# సర్ డియర్ సర్

శ్రీమతి బొడ్డుపకుర్తి సరోజాదేవి

సూర్యభగవానుడు చల్లబడుతున్నాడు.

గోడ గడియారం ఐదు గంటలు కొట్టింది. రాజారావు ఉలిక్కిపడి గడియారంకేసి చూశాడు.

ఆరోజు అతను రిటైరయ్యాడు. కొత్త ఆఫీసరుకి ఛార్జి హాండోవర్ చేసి నిట్టూర్పు విడిచాడు రాజారావు.

ఆఖరుసారిగా తనింత కాలం కూర్చుని పని చేసిన కుర్చీకేసి, టేబిల్ కేసి, గదికేసి దిగులుగా చూశాడు. అతని పెదవులపైన సహజంగా తేలిపోయిందో చిరునవ్వు.

రాజారావు మౌనంగా బయటకొస్తుంటే జీపు డ్రైవర్ ఎదురుగా వచ్చి చేతులు కట్టుకుని నిలబడ్డాడు.

"నేను రిటైరయ్యాను సాగర్. ఇప్పుడు నీ జీపెక్కే అధికారం నాకు లేదు" అన్నాడు రాజారావు మెల్లిగా నవ్వుతూ.

"మిమ్మల్ని ఆఖరుసారిగా ఇంటిదగ్గర దింపే అదృష్టాన్ని నాకు కలగచేయండి సర్" అన్నాడు సాగర్ వినయంగా.

అతనికి తనపైగనగల అభిమానానికి రాజారావు మనసు ఆనందంతో నిండిపోయింది. సర్వీసులో వుండగా రాజారావు తన స్టాఫ్‌పట్ల చాలా ఆదరంగా వుండేవాడు. వాళ్ళకి కావలసిన వసతులన్నింటినీ ఎవరూ అడగకుండానే సమకూర్చేవాడు. ఎంతోమందికి బతుకు తెరువుని కలిపించాడు. అందుకే అతనంటే అందరికీ అభిమానం.

సాగర్ రాజారావుని ఇంటిదగ్గర దింపి వెళ్ళిపోయాడు. అప్పుడతనికి ఆ క్షణంలో అంతా శూన్యంలా కనబడింది.

రాజారావు ఒంటరి మనిషి. ఇన్నేళ్ళతర్వాత రాజారావు స్వయంగా తన చేతులతో ఇంటి తాళం తీసి లోపల అడుగుపెట్టాడు.

ఇంతకాలంగానూ రాజారావుకి ఏమి కావల్సి వచ్చినా అటెండరు చంగయ్య అన్నీ అమర్చేవాడు. ఆఫీసు డ్యూటీలో ఓ బాధ్యతగల ఆఫీసరుగా ఒంటరితనాన్ని ఇరవైయ్యేళ్ళక్రితమే అతను మరచిపోయాడు. 'ఒంటరితనం' అనే మాట ఇంత భయంకరంగా వుంటుందని అతనేనాడూ అనుకోలేదు. ఇరవయ్యేళ్ళక్రితమూ అనుకోలేదు.

అతని కళ్ళలో నీరు గిర్రున తిరిగింది. ఏడుపొచ్చింది. బయట చీకటి విజృంభిస్తోంది. గదిలో దీపాన్ని వెలిగించాలన్న ధ్యాసకూడా అతనికి కలగలేదు. ఈజీ చైర్లో నీరసంగా వాలిపోయాడు. రిటైరయినందుకు అతనికి విచారంగా లేదు. 'బతుకుతెరువెలా' అన్న భయంకూడా అతనికి లేదు. బాంకులో డబ్బు వుంది. సొంత ఇల్లుంది. ఆ ఇంట్లో ఆడంబరాలకి సూచనగా టీవి, ఫ్రిజ్ మొదలైన వస్తువులున్నాయి.

ఇన్నేళ్ళు తన బ్రతుకు ఓ యంత్రంలా గడిచిపోయిందనీ, ఇప్పుడే తనో మనిషినన్న నిజాన్నీ రాజారావు గ్రహించాడు.

అతని పెదవులపైన విషాదమైన చిరునవ్వొకటి క్షణమాత్రం వెలిగి మాయమైంది.


ఒంటరితనం అనే రాక్షసి చేతులూ, కోరలూ చాచి రాజారావుని భయపెడుతోంది.

ఈ వయసులో ఏ మనిషి అనలా లేకుండా మిగిలిపోయిన దౌర్భాగ్యుడు రాజారావు.

రాజారావు మెల్లగా లేచాడు. గదిలో చీకటిగా

**కేవలం 'పిరికితనం' అనే చెడ్డగుణం తన జీవితాన్నిలా నాశనం చేస్తుందని కలలోసైతం అతనెప్పుడూ అనుకోలేదు. ఇందిర తన జీవిత భాగస్వామిగా వచ్చివుంటే ఈనాటి తన బతుకు నందనవనంలా వుండేది. కానీ శారదతో రెండేళ్ళ కాపురం రెండు యుగాల్లా ముగిసింది.**

**పోటీలో రెండవ బహుమతి రూ. 750 పొందిన కథ**



వుంది. తడుముకొంటూ వెళ్ళి స్విచ్ నొక్కాడు. లైటు వెలిగింది.

కిటికీ దగ్గరగా నడిచాడు. బయట చీకటి...

తన జీవితంలా చీకటి.... వర్షీమలో వుండగా ఎప్పుడూ ముందు జీవితాన్నిగురించి ఆలోచించలేదు. రాజారావు వెనక్కి తిరిగి చూశాడు. గోడకి శారద ఫొటో వ్రేలాడు తోంది.

శారద రాజారావు భార్య. శారద రాజారావుతో రెండేళ్ళు కాపురం చేసింది. ఆ రెండేళ్ళలోనూ రాజారావు సుఖం అన్న మాటని మరచి పోయాడు.

శారద చాలా అనుమానం మనిషి. రాజారావు వేసే ప్రతి అడుగునీ, మాట్లాడే ప్రతి మాటనీ సూక్ష్మంగా పరిశీలించేది. భూతద్దాల్లో చూసి భయపడేది ఆఫీసుపనిలోపడి ఆలస్యంగా వచ్చినా, ఎవరన్నా ఫ్రెండ్స్‌తో కలిసి ఎక్కడి కయినా వెళ్ళినా, ఆఖరుకి కాంపుకెళ్ళాల్సి వచ్చినా కూడా తెగ పోరుపెట్టేది. సతాయించేది. అందుకే అప్పుట్లో రాజారావుకి ఇంటికి వెళ్ళాలంటే భయంగా వుండేది. సాధ్యమైనంత వరకూ ఆఫీసు పనిలోనే కాలాన్ని గడిపేసే వాడు శారద ఏం మాట్లాడినా పట్టించుకోవడం మానేసి, ఇంటికి కూడా ఫైళ్ళు తెచ్చుకుని పని చేసుకునేవాడు.

భర్త తనని సరిగా చూడ్డంలేదని పెడ్పి పెడ్పి తిండి తినక, అనారోగ్యంతో ఒళ్ళు చెడ గొట్టుకుని కాన్పులో పోయింది. శారదతోపాటే పుట్టిన బిడ్డ కూడా పోయాడు. శారదతో విసిగి పోయిన రాజారావు, తిరిగి పెళ్ళి ప్రయత్నం చెయ్యలేదు. అప్పట్నుంచీ ఈ రోజువరకూ ఒంటరితనం అనేది అతనికి ఏ రోజూనా గుర్తు రాలేదు.

రాజారావు టీపాయ్‌పై నుంచి సిగరెట్ పెట్టె తీసుకుని సిగరెట్ వెలిగించాడు. సిగరెట్ పొగలు కక్కుతోంది.

తన జీవితం ఎందుకిలా అయింది?

రాజారావు ఒక్క-క్షణం కళ్ళు మూసుకున్నాడు.

జీవితంలో తను చేసిన ఒకే ఒక తప్పు.... దారుణమైన శాపంగా మారిపోయి ఇలా వేధిస్తుందని ఏ రోజునా అనుకోలేదు రాజారావు.

ఇది శాపం. అవును....తను పాపి....

పాతికేళ్ళతర్వాత రాజారావుకి ఇందిర గుర్తుకొచ్చింది. ఇందిరిప్పుడు బతికివుందో లేదో కూడా రాజారావుకి తెలీదు. అసలెక్కడుున్నదో అంతకంటే తెలీదతనికి.

ఇందిర!

రాజారావుని ఇందిర జ్ఞాపకాలు తింటున్నాయి. అతని కళ్ళు వర్షిస్తున్నాయి. మనసు బలహీనమవుతోంది.

—ఇందిర చలపతిరావు మాష్టారుగారి అమ్మాయి. రాజారావు చలపతిరావుగారిదగ్గరికి ట్యూషన్‌కి వెళ్ళేవాడు. రాజారావుకి ట్యూషన్‌పైకంటే ఇందిరంటే యిష్టం. ఇందిరతో రాజారావు స్నేహం ప్రేమగా మారింది. ఇందిర పెరిగిన వాతావరణంలో ఆమె చక్కని నడవడిని, మంచితనాన్ని మనుషులపట్ల ఓ నమ్మకాన్ని పెంచుకుంది. ఆ నమ్మకమే రాజారావు, ఇందిరని లొంగదీసుకునే అవకాశాన్నిచ్చింది. అతన్ని నమ్మి తన సర్వస్వాన్నీ అతనికివ్వడమే కాకుండా అతను పెళ్ళి చేసుకుంటాడనీ నమ్మింది ఇందిర. కానీ ఇందిరకి నెలతప్పిన రోజున రాజారావు మేనమామ ఎర్రని కళ్ళని చూసి వెనకడుగు వేసినప్పుడు....

"రాజా, పొరపాటు నాదే. అనుభూతితో సంతోషపడ్డావే కానీ నా మనసుని అర్థం చేసుకోలేకపోయావు. నీది ప్రేమనుకోడం నాది తప్పే. నా మనసు ఏదో ఆలోచన్లో వున్నప్పుడు తుఫాన్‌గాలిలా చుట్టేశావు. నా మనసునో కొలిక్కి తెచ్చుకోక ముందే.... మతిపోయింది నాకు. నేను వదిలించుకోడానికి ప్రయత్నిస్తే నువ్వెక్కడ బాధపడతావోనన్న ఆలోచనతో నీ అనుభూతికి కాగకురాలినయ్యాను. కానీ నీలో ఇంత పిరికితనం వుందనీ నేను తెలుసుకోలేకపోయాను. అందుకే తప్పునాదే అంటున్నాను. దయచేసి మళ్ళీ నాకు కనబడకు" అంది ఇందిర ఆ రోజున.

రాజారావుకి తల పగిలిపోతోంది.

ఇందిర విషయంలో రాజారావుకి తను చేసింది ద్రోహమేనని తెలుసుకానీ మేనమామ పెంపకంలో పెరగడం చేత ఆయన మాటకెదురుచెప్పలేక ఆయన కూతురు శారదని చేసుకున్నాడు. శారద పోయిన సంవత్సరానికే ఆయన కూడా పోయాడు. అయితే ఇందిర ఏమయిందో ఎప్పుడూ అతను ఆమె గురించి ఆలోచించలేదు. శారదతో అనుభవం అతన్ని సంసారం అనే మాటపట్ల ఏవగింపుని కలిగించింది. గొడ్డులా పనిచేసి అలిసిపోయి వచ్చిపడి నిద్రపోవడం, తిరిగి ఉదయం ఆఫీసు.... ఇలా గడిచిపోయిందింత కాలం.

రాజారావు ఆలోచనల్లో కాలిపోతున్నాడు. గతం అతన్ని కొరడాతో కొడుతోంది.

కేవలం 'పిరికితనం' అనే చెడ్డగుణం తన జీవితాన్నిలా నాశనం చేస్తుందని కలలో సైతం అతనెప్పుడూ అనుకోలేదు. ఇందిర తన జీవిత భాగస్వామిగా వచ్చివుంటే ఈనాటి తనబ్రతుకు నందనవనంలా వుండేది. కానీ ఆ అదృష్టం తనకిలేదు. శారదతో రెండేళ్ళ కాపురం రెండు యుగాల నరకాన్ని సృష్టించిపోయింది.

కూజాలో నీళ్ళని గాజుగ్లాసులో పోసుకోబోయాడు రాజారావు. గ్లాసు చెయ్యిజారి కిందపడి పగిలిపోయింది.

రాజారావుకేడుపొచ్చింది. కూజాలో నీళ్ళని గ్లాసులో పోసుకోడమే తనకి చేతకాలేదు. ముందుముందు జీవితం ఎలా అన్న ఆలోచన రాగా పసిపిల్లవాడిలా విలవిల్లాడిపోయాడు.

రాజారావుకి ఇందిరని చూడాలన్న కోరిక కలిగింది. ఆమె చేతులు పట్టుకుని క్షమించమని మనసారా అడగాలన్న అభిప్రాయానికి అతనొచ్చాడు.

కానీ ఇందిర తనని గుర్తుపడుతుందా? వెళితే మాట్లాడుతుందా?

ఇందిర మనసెలాంటిదో రాజారావుకి పూర్తిగా తెలుసు ఇందిర ఆ రోజు.... కడుపుతో వుంది. ఇందిర బిడ్డని కనివుంటుంది. ఆ బిడ్డని పెంచుతుందా? మగబిడ్డా? ఆడబిడ్డా? ఏ బిడ్డయితేనేం? ఆ ఆలోచన అతని గుండెల్లో కోటిదీపాలని వెలిగించింది. తర్వాత కొండంత ధైర్యం కలిగించింది. ఆ మర్నాడే బయలుదేరాడు రాజారావు. దారిపొడుగునా తన వల్ల ఇందిరకి కలిగిన బిడ్డ గురించిన ఆలోచనలే రాజారావుకి. ఎవరో అమ్మాయి ఎదురుసీటులో కూర్చుని వుంది. ఇరవైపైన వయసుంటుంది. రాజారావుకి ఓ కూతురుంటే అదే వయసులో వుండేది. అతనూ అదే అనుకున్నాడు. అలా అనుకొన్న ఆ కొన్ని క్షణాల్లోనే ఆ అమ్మాయి పట్ల ప్రేమతో మనసు స్పందించింది రాజారావుకి.

రాజారావు దిగవలసిన స్టేషన్లో రైలు దిగాడు. ఊళ్ళో అయితే అడుగుపెట్టాడు గానీ ఎక్కడకని వెళతాడు? ఇందిర ఆ వూళ్ళో వుందో లేదో కూడా అతనికి తెలీదు. ఆమె తండ్రి చలపతిరావు....తన పిచ్చి కాకపోతే




### రెండు చక్రాలు

"జీవితం అనే బండికి భార్యాభర్తలు రెండు చక్రాలలాంటివారు" అన్నాడు రమేష్ కొత్తగా పెళ్ళయిన సురేష్‌తో.

అవుననుకో ఒకచక్రం ట్రాక్టరిదీ, మరో చక్రం సైకిల్‌దీ కాకూడదుగా!" అన్నాడు సురేష్ అతనిభార్య మరీలావు!

—సి. హెచ్. భావనారాయణ (గోదావరిఖని)



# కలియుగ మహాభాగవతం

### ఫిఫ్టీ ఫిఫ్టీ



లంచం తీసుకోవడం
'అవినీతి',
సగం దేవుడికివ్వడం
అది 'నీతి'

### ఉష్! కాకి!



ఏడాది కాలం చేసిన
పాపం మెండు
'ఉష్ : కాకి', చేయించు
కుంటే
తిరుపతి గుండు

### ఆయుర్దాయం



కట్టింది కనీసకాలం నిలిస్తే
వేసినట్లే ఇసుక-సిమెంటు
సరిపాళ్ళు
కట్టిన వెంటనే కాలం
తీరిపోతే
మేసినట్లే కంట్రాక్టర్లు-
ఇంజనీర్లు, సరిషేర్లు.

### పాపులేషన్



'డ్యూడేట్'కి అవ్వకపోతే
అమ్మాయి 'మెన్సస్'
'డాట్' మరి, మళ్ళీ
పెరుగుతుందేమోనని 'సెన్సస్'

### క్యూ-థాంక్యూ



అవకాశం లేనప్పుడు
అందరితోపాటు 'క్యూ'
అవకాశం ఉన్నప్పుడు
'క్యూ' తప్పినందుకు
'థ్యాంక్యూ'

-పినిశెట్టి శ్రీనివాసరావు ✱

---

చలపతిరావు ఇంకా బతికి ఉంటాడా? పాతికేళ్ళ నాటిమాట. అప్పటికే చలపతిరావు బడి పంతులుగా రిటైరయ్యాడు రాజారావుకి ఆ వూళ్ళో లావాదేవీలు కూడా ఏమీలేవు. అతని మేనమామ చనిపోయే ముందు అక్కడ ఇల్లు అమ్మేశాడు. పొలాలన్నీ అమ్మేసి అంతా రాజారావుకే ముట్టచెప్పాడు. ఇన్నేళ్ళ తర్వాత ఆ వూళ్ళో అడుగుపెట్టిన రాజారావుకి కనీసం తనని గుర్తువట్టే ఒక్కమనిషి దొరికితే చాలు. ఇందిర గురించి తెలుసుకోవాలి. అతనిమనసు ఇందిరని చూడాలన్న ఆరాటంతో తపించి పోతోంది.

ఒకనాటి మేనమామ ఇల్లు. ఇప్పుడో పెద్ద మేడగా వెలిసింది. ఇందిర తండ్రి చలపతి రావుండే పెంకుటిల్లు.... ఆ చుట్టు ప్రక్కలుండా ల్చిన కొన్ని ఇళ్ళస్థానంలో ఓ సినిమాహాలు కట్టారు.

ఊరు చాల మారిపోయింది.

రాజారావు దిగులుగా గుడిమండపం దగ్గర కూర్చుండిపోయాడు. ఇందిర కనబడుతుం దన్న ఆశ ఆయనకి కలగడం లేదు.

కళ్ళలో నీరు గిర్రున తిరిగింది

ఇందిర ఆమె బిడ్డ కనబడితే తన సర్వ స్వాన్నీ ధారపోయడానికి రాజారావు సిద్ధంగా వున్నాడు.

ఎవరో వ్యక్తి రాజారావుని చూసి ఆగేడు రాజారావుని పరీక్షగాచూస్తున్నాడు. అంతలోనే "బాబూగోరూ...." అని పిలిచాడతను.

"ఎవరు ?"

"నేనండి. కోటినాగుల్ని. మీరు రాజారావు గోరు కదండీ...."

"అవును. కోటినాగులు.... అంటే నువ్వు మా మేనమామగారింట్లో...."

"పాలేరునండి"

"చాలాసంతోషం. కోటినాగులూ.... బాగు న్నావా?"

"బాగున్నానయ్యా ! కానీ ఆ రోజుల్ని తల్చుకొంటేనే బాధగా వుంటదయ్యా. పాపం బాబుగోరూ అమ్మగోరూ అలా ఎల్లి పోయారు...."

కోటినాగులు మాటలకి రాజారావు పెద ఫిలాసఫర్‌లా నవ్వాడు.

"కొటినాగులూ .... ఇందిరెక్కడుందో తెలుసా?" చాల ఆశగా అడిగాడు రాజారావు.

"అంటే బడిపంతులు గోరమ్మాయా ? ఆ పిల్లకి పాపం పెళ్ళికాకముందే కడుపొచ్చింది బాబూ. మేష్టరుగోరు గుటుగా పెళ్ళి చేసి పంపేశారు"

"ఇందిరకు పెళ్ళయిందన్నమాట" నీర సంగా అన్నాడు రాజారావు. కానీ అంతలోనే రాజారావు తనలోని స్వార్థానికి సిగ్గుపడ్డాడు, పాతికేళ్ళుగా ఆమె పేరుని కూడా గుర్తు చేసు కోని తనకోసం ఆమె అలాగే నిరీక్షించాలని కోరుకోడం మహాపరాధం అని రాజారావుకి తెలుసు.

"ఏ వూరు ఇచ్చారా?" అడిగాడురాజారావు.

"గుడివాడలో ప్లీడరు గోరండీ.... ఆ బాబు గోరిపేరు.... కృష్ణమూర్తి గోరండీ" అన్నాడు కోటినాగులు.

"నే వెళ్తా కోటినాగులూ".... లేచాడు రాజా రావు.

ఇందిర యింటికి తనే మొహం పెట్టుకుని వెళ్ళగలడు ; కానీ వెళ్ళాలన్న కోరిక అతనిలో

కలిగిగాపుంది. ఒక్కసారి ఆమెని, ఆమెకి పుట్టిన సంతానాన్నీ చూస్తేగానీ మనశ్శాంతి లేదు. బస్టాండ్‌లో బస్సెక్కాడు. గంటలో గుడివాడ చేరాడు రాజారావు. రిక్షావాడ్ని పిలిచి అడిగేడు.

"ప్లీడరు కృష్ణమూర్తి గారిల్లు తెలుసా?" అని

"తెలుసు బాబూ!"

"అక్కడికి తీసుకెళ్లు"....

రిక్షాలో ఎక్కి కూర్చున్నాడు రాజారావు రిక్షా వెళుతోంది. వంతెనదాటి చెరువు గట్టుపైన వెళుతోంది. బోయిన అగ్రయ్య పార్కుదాటాక కుడిచేతి వైపున వుందో చిన్న డాబా కె. క్రిష్ణ మూర్తి. అడ్వొకేట్ అన్న బోర్డు కనబడింది. రిక్షావాడికి డబ్బులిచ్చి ఆ యింటిముందు నించు న్నాడు రాజారావు.

'ఆ యింట్లోకెలా వెళ్లాలి? తన గురించి ఏమని చెప్పుకోవాలి?' గుండె చలగా అయి పోతోంది. మరో పక్క పాతికేళ్ళ తర్వాత ఇందిరని చూడబోతునానన్న ఆనందం.... వెర్రి ఆనందం....'ఇదిగో వీడే మనబిడ్డ' అని ఇందిర తన కొడుకుని చూపిస్తుంది. వాడ్ని తన గుండెల్లో దాచుకోవాలి అంతలోనే అతను తన ఆలోచనలకి తానే సిగ్గుపడ్డాడు. మనిషిలో స్వార్థం ఎలా వుంటుందో ఇప్పుడే అర్థం అయింది రాజారావుకి. తను అంత ఘోరమైన అపరాధం చేసినా, తనని క్షమించి అల్లరి పాత్రై ఆఖరికి జీవితంలో స్థిరపడి భర్తతో సంసారం చేసుకుంటోంది ఇందిర. ఇప్పుడు ఇన్నేళ్ళ తర్వాత వాళ్ళ సంసారంలో తన వునికి పెను తుఫాను కాదు కదా అన్న సందిగ్ధతతో కొన్ని క్షణాల లాగే నిలబడి పోయాడు రాజారావు. కానీ అంతవరకూ వచ్చి ఆమెను చూడకుండా వెళ్ళడం అతనికి యిష్టం లేదు.

ఆమె భర్తకి తనేమని పరిచయం చేసు కోవాలి? అదురుతోన్న గుండెతో మెల్లగా గుమ్మం ఎక్కాడు రాజారావు.

హాలులో ఓ యాభై ఏళ్ళ వ్యక్తి, ఇరవై సంవత్సరాలు దాటిన కుర్రాడు కూర్చుని చదరంగం ఆడుకొంటున్నారు.

రాజారావు గుమ్మందాటి హాలులో ప్రవేశించాడు కానీ వాళ్లు అతన్ని గమనించలేదు. యాభై ఏళ్ళ వ్యక్తిని ప్లీడరు కృష్ణమూర్తి గానూ....ఆ కుర్రాడిని కొడుకుగానూ గుర్తు పట్టాడు రాజారావు. ఆ కుర్రాడు తలెత్తి చూశాడు

రాజారావు నిర్ఘాంతపోయాడు. కొట్టొచ్చినట్టు ఆ కుర్రవాడిలో అన్నీ తన పోలికలే కనబడు తున్నాయి. ఆ వయసులో రాజారావు అచ్చు అలాగే వుండేవాడు.

ఆ కుర్రాడిని అమాంతం దగ్గరకు తీసుకుని కౌగలించుకోవాలని పించింది రాజారావుకి. ఆ కుర్రాడు ఖచ్చితంగా తన కొడుకే. "నువ్వు నా బిడ్డవి బాబూ!" అని గొంతెత్తి అరవాలని పించింది రాజారావుకి. చేతులు చాచబోయి ఆగిపోయాడు.

"ఎవరు కావాలి?" ఆ కుర్రాడు అడిగాడు

రాజారావు మనసు పులకించి పోయింది. తనబిడ్డ తనని ఏదో ఒక రూపంగా పలకరిస్తు న్నాడు. బాబు....

"ప్లీడరు గారి కోసం బాబూ?" అన్నాడు పరవశం చెందుతూ రాజారావు. ఆ మాట విన గానే కుర్రాడు చదరంగం బోర్డునీ కాయిన్స్‌నీ తీసుకుని లోపలి గదిలో కెళ్ళిపోయాడు. ఆ కుర్రాడిలా లోపలి కెళ్ళిపోడం రాజారావు కిష్టం లేదు.

"మీరు?" అడిగాడు కృష్ణమూర్తి.

రాజారావు ఆయన కెదురుగా కూర్చుని చెప్పాడు. "నేను ఇందిరకి బావనవుతాను. నాపేరు రాజారావు. తాసీల్దారుగాచేసి రిటై



మరోసారి

"సార్! ఏం చెయ్యాలో మరొక్కసారి చెప్పండి మర్చిపోయా.... అన్నాడుగుమాస్తా వరధ్యావరావు.

అప్పటికే పదిసార్లుచెప్పి విసిగిపోయాడు ఆఫీసర్ వరహాల్రావ్. కోపంగా "నా శ్రాద్ధం" అన్నాడు.

"అలాగేసార్! రెండు నిముషాల్లో చేయిస్తా" అన్నాడు కంగారుపడిపోయి వరధ్యావరావు.

—కె. దుర్గేశ్వరరావు (విశాఖపట్నం)

రయ్యాను. సర్వీసులో వుండగా ఎవర్నీ చూడ్డానికి వీల్లేక పోయింది. ఇప్పుడంతా ఖాళీనే.... అందుకని....ఇందిరనీ మిమ్మల్నీ చూసి వెళ్దా అని వచ్చాను" అన్నాడు ఆయన్ని గమనిస్తూ.

కృష్ణమూర్తి అదోలా నవ్వేడు.

"చాలా సంతోషం రాజారావు గారూ. ఇంత కాలానికి మా ఇందిర తాలూకు బంధువునంటూ మీరు మా యింటికి రావడం నాకు చాలా సంతోషంగా వుంది," అన్నాడు కృష్ణమూర్తి.

"ఇందిరని పిలుస్తారా?" అడిగేడు రాజారావు ఆత్రుతగా. అతని మాటలకి కృష్ణమూర్తి కళ్లు తడి అయినాయి.

"అయితే మీ కింకా తెలీదన్నమాట" మెల్లగా అన్నాడాయన.

"ఏమిటి?" రాజారావు కంగారుగా అడిగాడు.

"ఇందిర పోయి ఆర్నెల్లయింది రాజారావు గారూ?"

రాజారావుకి గుండె పగిలినట్లయింది. తన కున్న ఒకే ఒక్క ఆశ. ఆ ఆశ కూడా పోయింది. రాజారావు కళ్లొత్తుకున్నాడు. ఆఖరుసారిగా ఆమెనిచూసే అవకాశం కూడా తనకి కలగనందుకు రాజారావు మనసు తల్లడిల్లి పోయింది. చివరి క్షణాల్లో కూడా ఇందిరకి తనని చూడాలనిపించలేదా? అయినా తనెక్కడున్నదీ ఆమెకీ తెలీదు.

"సారీ కృష్ణమూర్తిగారూ,.... ఆ అబ్బాయి" బొంగురుపోతున్న గొంతుతో రాజారావు అడిగేడు.

"మా అబ్బాయే.... రవి.... డాక్టర్ చేస్తున్నాడు" చెప్పాడు కృష్ణమూర్తి.

అడగండి చెబుతా

* ఎ. రమాకుమారి ([illegible])

నీరంతా—బొట్టై పోతే??

** ప్రజలెల్లా—ఓ చోటై పోతుంది!!—



# స్నేహలత

ఎ. మనోహర్ రెడ్డి

వయసు 24 సం. పత్రికలు చదవడం, చెస్ ఆడడం, రేడియో వినడం, కలం స్నేహం ఇష్టాలు.



ముప్పిరితోట పోస్ట్, వయా ఎలిగేడు, కరీంనగర్ జిల్లా-505525

* టి శ్యాంప్రసాద్ రెడ్డి

బి టెక్. 24 సం. ఆటలు ఆడటం, సినిమాలు, పాప్ మ్యూజిక్ వినటం, షికార్లు, కలం స్నేహం హాబీలు 2-4-35/ఎ రావూస్ కాలనీ హన్మకొండ-506002

* జి సత్యనారాయణ

35 సం ఉద్యోగం స్లయిడ్స్ వ్రాయటం విహారయాత్రలు, కలం స్నేహం యిష్టాలు. రామ్‌గోపాల్ థియేటర్ గుణదల విజయవాడ-5

* యస్ విజయాచారి

వార పత్రికలు చదవటం, సంగీతం, నత్యం కలం స్నేహం అభిరుచులు. ఇంటినెం-6-3-434 పంజగుట్ట హైదరాబాదు-500004.

* బి. హిమబిందు

బి కాం. 18 సం. ఆటలు వెస్టర్న్ మ్యూజిక్ అంటే చాలా యిష్టం బి. హెచ్. హిందూ గరల్స్ కాలేజి. గుంటూరు

* కె. సంజయ్

ఇంటర్, 17 సం. స్టాంపుల సేకరణ పత్రికా పఠనం కలం స్నేహం యిష్టాలు, కేరాఫ్ కె సూరశీనారాయణ బుచ్చిరెడ్డి బంగ్లావద్ద ప్రతాప్ నగర్, కాకినాడ-4.

* ఎమ్. విశాల

ఇంటర్, 17 సం. పుస్తకపఠనం జోక్స్ వేయటం. కలం స్నేహం అభిమాన విషయాలు ఇంటి నెం101 నిమ్మలగూడెం- 534448, ప॥ గోదావరిజిల్లా.

* జి భాస్కర్

ఇంటర్. 16 సం, కలంస్నేహం ఆటలు. సినిమాలు యిష్టాలు, ఇంటి నెం 2-1-54/బి. బొక్కలగూడ. ఆదిలాబాద్-1

పి. హెచ్ మల్లారెడ్డి

బి యస్సీ. 20 సం. కలం స్నేహం, నవలా పఠనం, చిత్రలేఖనం హాబీలు. సన్నాఫ్ రాజిరెడ్డిటీచర్ నామపూర్ పోస్ట్, కరీంనగర్ జిల్లా.

* వి. సత్యనారాయణ

బి ఎ. 21 సం, సినిమాలు చూడటం, కలం స్నేహం సంఘసేవ అభిరుచులు. మల్కిపురం – 533253 తూ॥ గోదావరి జిల్లా.

* జి, బాబ్జీ

24 సం, స్టాంపులసేకరణ, నవలా పఠనం, కలం స్నేహం అంటే చాలా యిష్టం, ఇంటి నెం-9-81 మెయిన్ రోడ్, పర్నిక్రాసింగ్ పోస్ట్-350021

* పి యస్, రాజగోపాల్

బి టెక్, 18 సం, పరిశీలన, కలం స్నేహం యిష్టాలు 5/50, ఆంధ్రా యూనివర్శిటీ ఇంజనీరింగ్ హాస్టల్స్, విశాఖపట్టణం-3

* జి. రాధ

బి యస్సీ. 17 సం, పుస్తక పఠనం, ఫొటోగ్రఫీ, షటిల్ ఆడటం అభిమాన విషయాలు, కేరాఫ్ జి. సీతారామయ్య ఎమ్. ఎన్. రామ్. భవన్. రామలింగేశ్వరపేట తెనాలి.

* యమ్. ఎన్. రెడ్డి.

22 సం పత్రికా రచన రాజకీయాల పరిశీలన, పుస్తకపఠనం కలం స్నేహం యిష్టాలు పాతబస్తాండు. మిరాలగూడ-8 207 50

* యం. మనోహర్

ఫోటోగ్రఫీ అంటే ఇష్టం. సినిమాలు, నాటకాలు చూడడం మరియు రాజకీయాలు అంటే అభిరుచికలదు అడ్రసు ప్లాట్ నెం. 21, బందులాల్ బౌలి సిక్‌విలేజ్, సికిందరాబాదు-3

❋

---

రాజారావు లేచి నించున్నాడు. కృష్ణమూర్తి అతన్నేమీ ప్రశ్నించలేదు "వెళ్తాను" అన్నాడు రాజారావు.

"నేను స్టేషన్ వరకూ వస్తాను" అన్నాడు కృష్ణమూర్తి అతన్ని అనుసరిస్తూ.

"శ్రమ కదూ?" అన్నాడు రాజారావు.

"మా ఇందిరకు కావలసిన మనిషి వస్తే... శ్రమనినేనను కోలేను." అన్నాడుకృష్ణమూర్తి ఇద్దరి మధ్య మాటల్లేకుండా స్టేషన్ దగ్గరికి చేరుకున్నారు.

స్టేషన్‌లో రైలు ప్లాట్‌ఫారమ్మీద రెడీగా వుంది

రాజారావు రైలెక్కి కూర్చున్నాడు. కృష్ణమూర్తి ప్లాట్‌ఫారంపైన నించున్నాడు. రైలు కదలడానికి సిద్ధంగా వుంది.

"రాజారావుగారూ" పిలిచాడు కృష్ణమూర్తి

"ఊ"

"మీ అబ్బాయిని చూసుకున్నారు కదూ?" అడిగాడు కృష్ణమూర్తి. రాజారావు పక్కనే బాంబు పడినట్టు వులిక్కిపడ్డాడు. కృష్ణమూర్తి కళ్ళలో నీరు నిండింది, రాజారావుకేసి చూస్తూ బాధగా అన్నాడు "రాజారావుగారూ! ఇందిర నాకు అన్నీ చెప్పింది, రాజారావుగారూ ఇందిరలాంటి మనిషి నా భార్య కావడం నిజంగా నా అదృష్టం. ఇందిరంటే నాకూ రవికీ ప్రాణం. ఇందిర విషయంలో పిరికితనంతో మీరు పారిపోయారు. కానీ ఇందిర దేవతండీ, రవికి మీరే తన కన్న తండ్రి అని తెలీడం నాకిష్టంలేదు. వాడికి తన తల్లిపట్ల గల ప్రేమాభిమానాలు చెదిరిపోవడం నేను భరించలేను. దయచేసి మళ్ళీ యిటు రాకండి వాడి తల్లిపట్ల వాడికి గల అభిప్రాయాలన్నీ అలాగే వుండనీయండి" అన్నాడు కృష్ణమూర్తి ప్రాధేయపడుతూ రాజారావుకి నోటమ్మటమాట రాలేదు.

అతనికేడుపొస్తోంది.

కృష్ణమూర్తికి తన గురించి తెలుస్తుందేమోనని భయపడ్డాడే కానీ రాజారావు- కృష్ణమూర్తిగారిలోని సంస్కారం- భార్యపట్ల అతనికి గల ప్రేమాభిమానాన్ని ప్రత్యక్షంగా చూసేక-రాజారావు దృష్టిలో అతను చాలఎదిగిపోయాడు. ఆయన ప్రక్కన నిలబడే అర్హత కూడా తనకి లేదని గ్రహించాడు రాజారావు.

"కృష్ణమూర్తిగారూ, నాకు దేవుడంటే నమ్మకంలేదు. కానీ మిమ్మల్ని చూసేక నాకు దేవుడంటే నమ్మకంకలిగింది. ఆదేవుడెక్కడో లేడని, మీరేననీ తెలుసుకున్నాను. నాలాంటి పాపి నీడకూడా మీ యింటి ఛాయలోపడకూడదు. నా బిడ్డనీ, ఇందిరనీ చూడాలన్న ఆశతో వచ్చానేగానీ, అది దురాశ అనీ, నా స్వార్థమనీ ఇప్పుడే తెలుసుకున్నాను.

నాకో బిడ్డ వున్నాడన్న తీపిగుర్తు నాకు చాలు కృష్ణమూర్తిగారూ. నా బిడ్డకీ, నా ప్రియమైన బిడ్డకి నిజమైన తండ్రిమీరే. మీసుఖంలోగానీ ఆనందంలోగానీ నాలాంటి దౌర్భాగ్యుడి ప్రవేశం వుండకూడదు. శెలవు" అంటూ రెండు చేతుల్నీ జోడించాడు రాజారావు

"థాంక్యూ రాజారావూ, థాంక్యూ, మీరు నన్ను అర్థం చేసుకున్నారు నాకు అంతేచాలు" అంటున్న లాయర్ కృష్ణమూర్తిగారి కళ్ళలో ఆనందం కొట్టొచ్చినట్టు కనబడుతోంది.

రైలు కదిలింది. రైలుకీ ప్లాట్‌ఫారానికీ మధ్య దూరం పెరుగుతోంది. ప్లాట్‌ఫారమ్మీద నించుని గాలిలో చెయ్యూపుతోన్న కృష్ణమూర్తిగారు రాజారావుకి మసక మసకగా కనిపిస్తున్నారు.

❋